క్లుప్తంగా

నేడు ఎన్యుమరేటర్లకు శిక్షణ

ఆత్మకూరు(ఎం): ఈ నెల 6 తేదీ నుంచి నిర్వహించనున్న ఇంటింటి సమగ్ర సర్వే చేపట్టేందుకు నియమించబడిన ఎన్యుమరేటర్లకు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ ఇవ్వనున్నట్లు ఎంపీడీఓ రాములు నాయక్ ఒక ప్రకటనలో ఆదివారం కోరారు. ఎన్యుమరేటర్లు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

ఉచిత వైద్య శిబిరం



మందులు పంపిణీ చేస్తున్న వైద్యసిబ్బంది

బీబీనగర్: మండలంలోని రాఘవాపురం గ్రామంలో నీలిమ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నీలిమ ఆసుపత్రి సీఈఓ నీలిమ, భరత్ రెడ్డి, నగేష్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్యశిబిరం

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య వైద్య శిబిరంలో సోమవారం వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వైద్యాధికారి వంశీకృష్ణ ఒక ప్రకటనలో ఆదివారం తెలిపారు. ఊపిరితిత్తుల, శ్వాస కోస వ్యాధులకు సంబంధించి ప్రత్యేక వైద్యులు రానున్నట్లు తెలిపారు.

సదర్ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

భువనగిరి : భువనగిరిలో ఈ నెల 9న నిర్వహించనున్న సదర్ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని శ్రీకృష్ణ యాదవ్ సంఘం జిల్లా అధ్యక్షుడు పుట్ట వీరేశం అన్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్థానిక సాయి బాబా ఆలయం నుంచి వినాయక చౌ రస్తా వరకు భారీ ర్యాలీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు బెల్లి చంద్రశేఖర్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్, నాయకులు కృష్ణ, ఊదరి సతీష్, బాలనర్సింహ, ఆవుశెట్టి రమేష్, పాండు, ప్రవీణ్, రంజిత్, శ్రీశైలం పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

భువనగిరి : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న కుల గణనలో మాదిగలు అప్రమత్తంగా ఉండాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్ అన్నారు. ఆదివారం పట్టణంలోని పూలే అంబేడ్కర్ నాలెడ్జి సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు ప్రభుత్వం వందకు వంద శాతం కట్టుబడి ఉండాలని కోరారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో జరుగుతున్న ధర్మ యుద్ధ మహాసభలను విజయవంతం చేసి భవిష్యత్ కార్యాచరణ రూపకల్పనలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్, నాయకులు సురుపంగ శివలింగం, బానోతు భాస్కర్ నాయక్, జహంగీర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీ నిర్మాణ పనులు ప్రారంభించాలి



దీక్షలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మల్లాపురం గ్రామంలో మెడికల్ కాలేజీ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య డిమాండ్ చేశారు. ఆదివారం మల్లాపురం గ్రామంలో ఆ గ్రామ బీఆర్ఎస్ యువజన నాయకులతో కలిసి ఒక రోజు రిలే నిరాహార దీక్షను నిర్వహించారు. ఈ సందర్బర్భంగా పలువురు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మల్లాపురం గ్రామంలోని సర్వే నంబర్ 64 లో 20 ఎకరాల్లో రూ. 183 కోట్ల వ్యయంతో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని నిర్ణయించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై పదినెలలు పూర్తయిన నేటికీ శంకుస్థాపన కూడా చేయలేదన్నారు. కాలేజీ నిర్మాణంపై స్పష్టతనిచ్చి వెంటనే పనులను ప్రారంభించాలని కోరారు. అదేవిధంగా గ్రామంలో 20 లక్షల నిధులతో మంజూరైన ఆరోగ్య ఉపకేంద్రం పనులను, నిర్మాణ మధ్యలో ఆగిపోయిన అంగన్‌వాడీ భవన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, మాజీ జెడ్పీటీసీ తోటకూరి అనురాధ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట మున్సిపల్ వైస్ చైర్మన్ మేడబోయిన కాటంరాజు తండ్రి మేడబోయిన కొమురయ్య ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ మేరకు కొమురయ్య మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె వెంట పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, మాజీ జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, పాపట్ల నరహరి, మారెడ్డి కొండల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బీరయ్య ఉన్నారు.

శరవేగంగా భవన నిర్మాణ పనులు

- రూ.4కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న మున్సిపల్ భవనం
- పూర్తయిన స్లాబ్ పనులు
- అధికారులు, ప్రజలకు తీరనున్న ఇబ్బందులు



నిర్మాణంలో ఉన్న మున్సిపల్ భవనం

మోత్కూరు : మున్సిపాలిటీలో నూతనంగా నిర్మిస్తున్న మున్సిపల్ భవన పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. భవన నిర్మాణానికి గత ప్రభుత్వం టీయూఎఫ్ఐడీసీ నుంచి రూ.4కోట్లు మంజూరు చేసింది. ప్రభుత్వ విశ్రాంతి భవనం ఆవరణలో సుమారు 26 గుంటల భూమిని మున్సిపల్ భవన నిర్మాణం కోసం కేటాయించగా అప్పటి ఎమ్మెల్యే ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ గతేడాది భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కాగా టెండర్ దక్కించుకున్న సదరు కాంట్రాక్టర్ నిర్మాణ పనులు శరవేగంగా చేస్తున్నారు. భవన నిర్మాణం పనులను పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో పర్యవేక్షిస్తున్నారు. జిప్లస్ టూ భవన నిర్మాణంలో భాగంగా రెండు అంతస్తుల స్లాబ్ పనులు పూర్తయ్యాయి. అంతర్గత పనులు జరగాల్సి ఉంది.

అన్ని హంగులతో..

అన్ని సౌకర్యాలతో మోత్కూరు మున్సిపాలిటీ నూతన భవనాన్ని నిర్మిస్తున్నారు. జీ ప్లస్ టూ అంతస్తులో గ్రౌండ్ ఫ్లోర్‌లో చైర్మన్, కమిషనర్ చాంబర్లు, సిబ్బందికి సంబంధించి నాలుగు సెక్షన్ గదులు ఉంటాయి. ఫస్ట్ ఫ్లోర్‌లో కౌన్సిల్ హాల్ మరికొన్ని సిబ్బంది గదులు ఉంటాయి. మరుగుదొడ్లు, మూత్రశాలలు నిర్మిస్తారు. అతిథుల విశ్రాంతి కోసం పెంట్ హౌస్‌ను నిర్మిస్తున్నారు. నూతన మున్సిపల్ భవన నిర్మాణం పనులను త్వరగా పూర్తి చేయించేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. త్వరలో అన్నిహంగులతో నిర్మించిన మున్సిపల్ పక్కా భవనం పాలక వర్గం, సిబ్బందికి, ప్రజలకు అందుబాటులోకి రానుంది.

స్లాబ్ పనులు పూర్తయ్యాయి

> మున్సిపల్ భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నాం. జీ ప్లస్ టూ భవన నిర్మాణంలో భాగంగా స్లాబ్ పనులు పూర్తయ్యాయి. అంతర్గతంగా గోడలు, ప్లాస్టింగ్ పనులు జరగాల్సి ఉంది. త్వరలోనే భవన నిర్మాణ పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తాం.
>
> – సురేష్, ఏఈ

పనులు పర్యవేక్షిస్తున్నాం



> నూతన మున్సిపల్ భవన నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అన్ని హంగులతో సౌకర్యవంతంగా మున్సిపల్ భవనాన్ని నిర్మిస్తున్నాం. చైర్మన్, కమిషనర్ చాంబర్‌లతో పాటు కౌన్సిల్ హాల్, అన్ని సెక్షన్ల గదులను నిర్మిస్తున్నారు. ఎప్పటికప్పుడు భవన నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్నాం.
>
> –సి.శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్

రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



గుండాల : వెల్మజాలలో కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

గుండాల : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం మండలంలోని వెల్మజాల, గుండాల, వస్తాకొండూర్ గ్రామాల్లో పీఏసీఎస్, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. అదేవిధంగా వెలమ్మజాల గ్రామ ఊర చెరువు వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి మద్దతు ధర పొందాలన్నారు. నాణ్యమైన సరుకును కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని మద్దతు ధర పొందాలన్నారు. ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం సన్న ధాన్యానికి రూ.500 మద్దతు ధర అందిస్తున్నట్లు తెలిపారు. రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయించి నష్ట పోవద్దని సూచించారు. పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆలేరులో త్వరలోనే ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రైతులకు ఏక కాలంలో రుణమాఫీ చేశామన్నారు. రూ.2 లక్షలు మాఫీ కాని రైతులకు త్వరలోనే మాఫీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం గౌడ్, సీఈవో వై.నాగయ్య, నాయకులు ఎన్.వెంకటేశ్వర్లు, ఎ.రాంరెడ్డి, ఎస్.బాలకృష్ణ, కె.రాజరత్నం, సంగి వేణుగోపాల్, ఎం.రాములు, ఎ.యాదగిరి, బి.అయిలయ్య, సంగి శ్రీనివాస్, నర్సిరెడ్డి, కె.రవికుమార్, ఏవో సుజాత, ఏపీఎం అంజయ్య, ఎంఆర్ఐ అనసూయ, ఏఈవో క్రాంతికుమార్, రాంసింగ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ కుల గణన చేపట్టాలి

ఆలేరురూరల్ : బీసీ కుల గణన చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం ఆలేరు నియోజకవర్గ అధ్యక్షుడు పేరపు రాములు అన్నారు. ఆదివారం ఆలేరు పట్టణంలోని రైల్వేగేటు వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ కుల గణన చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతే ఎన్నికల నిర్వహిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ ఎన్నికల ముందు హామీ ఇచ్చి మేనిఫెస్టోలో పెట్టారని అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్నా కాలం వెల్లదీస్తూ వస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ ఉపాధ్యక్షులు కమ్మంపల్లి శ్రీరాములు రవి, నర్సయ్య, రాములు, వెంకటేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

డైట్, కాస్మొటిక్ చార్జీల పెంపుపై హర్షం



ప్లకార్డులు ప్రదర్శించి సీఎంకు కృతజ్ఞతలు తెలుపుతున్న ఎస్ఎస్‌యూఐ నాయకులు

భువనగిరి : ప్రభుత్వ వసతిగృహ విద్యార్థులకు డైట్, కాస్మొటిక్ చార్జీలను పెంచడంపై ఎస్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సురుపంగ చందు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఎస్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తె లుపుతూ థ్యాంక్యూ రేవంత్ అన్న అని ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా చాలిచాలని చార్జీలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకున్న మెస్, కాస్మొటిక్ చార్జీలు 40శాతం పెంచడం హర్షణీయన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో రాష్ట్రంలో సుమారు 8 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌యూఐ నాయకుల ఉగ్గి ప్రసాద్, కొండోజు రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : ప్రభుత్వ వసతి గృహాల్లోని విద్యార్థులకు సంబంధించిన డైట్, కాస్మొటిక్ చార్జీలను పెంచడంపై యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మందుల సురేష్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారాన్ని అందించాలనే ఉద్దేశ్యంతోనే సీఎం రేవంత్ రెడ్డి డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంచారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనకు ఇది నిదర్శనమన్నారు.

యువతకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి



వలిగొండ : పులిగిళ్లలో డీవైఎఫ్ఐ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

భువనగిరి : యూత్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ అన్నారు. ఆదివారం స్థానిక సుందరయ్య భవనంలో జరిగిన డీవైఎఫ్ఐ మండల మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 10,11వ తేదీల్లో వలిగొండ పట్టణ కేంద్రంలో నిర్వహించనున్న డీ వైఎఫ్ఐ ద్వితీయ మహాసభలను జయప్రదం చేయాలన్నారు. అనంతరం మహాసభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏదునూరి మల్లేష్,పల్లెర్ల అంజయ్య, దయ్యాల మల్లేష్, ఎండి సలీం, మధు, కనక రాజు, వినోద్, భిక్షపతి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మహా సభలను జయప్రదం చేయాలి

అడ్డగూడూరు : వలిగొండ మండల కేంద్రంలో ఈ నెల 10, 11 తేదీల్లో నిర్వహించనున్న డీవైఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం ప్రచార కార్యదర్శి బుర్రు అనిల్ అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు.

ఘనంగా డీవైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం

వలిగొండ : మండలంలోని పులిగిళ్ల గ్రామంలో డీవైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి జెండావిష్కరించారు. అనంతరం డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కవిడే సురేష్ మాట్లాడుతూ ఈ నెల 10,11 తేదీల్లో నిర్వహించనున్న మహా సభలను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వరికుప్పల సతీష్, వడ్డెమాన్ మధు, వేముల జైపాల్, మారబోయిన ప్రశాంత్, ముత్యాలు, బుగ్గ వినోద్, ఈర్ల ప్రవీణ్, వేముల నాగరాజు, బుగ్గ ఉదయ్, వాకిటి వెంకట్ రెడ్డి, వేముల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు



మోత్కూరు : వినతి పత్రం అందజేస్తున్న విద్యుత్ వినియోగదారులు



రామన్నపేట : సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఈ శ్రీకాంత్

భువనగిరి: విద్యుత్ వినియోగదారులకు మరింతగా మెరుగైన సేవలందిస్తామని భువనగిరి విద్యుత్ డీఈ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం పట్టణంలోని విద్యుత్ డీఈ కార్యాలయ ఆవరణలో విద్యుత్ వినినయోగదారుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు ఎలాంటి సమస్యలు వచ్చిన సిబ్బంది ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారన్నారు. విద్యుత్ సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. అనంతరం విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొడారి వెంకటేష్ డీఈకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఏఈ, సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

మోత్కూరు : విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తామని ట్రాన్స్‌కో ఏడీ బాలునాయక్ అన్నారు. ఆదివారం మోత్కూరు సబ్ డివిజన్ కార్యాలయంలో విద్యుత్ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యుత్ వినియోగదారులు వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొస్తే తక్షణమే పరిష్కరిస్తామన్నారు. విద్యుత్ వినియోగదారులు పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఏడీ బాలునాయక్, మోత్కూరు, అడ్డగూడూరు, గుండాల ఏఈలు ప్రభాకర్‌రెడ్డి, ఉమానాయక్, నర్సింహులు, జేఓ మల్లేష్, లైన్ ఇన్‌స్పెక్టర్ కె.అంజయ్య, లైన్‌మెన్లు జి.జాన్‌రెడ్డి, టి.కృష్ణమూర్తి, ఆర్టిజెన్ ఎ.రవి, వినియోగదారుల సంఘం మండల అధ్యక్షుడు పోచం సోమయ్య, విద్యుత్ వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

రామన్నపేట: విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని రామన్నపేట ట్రాన్స్‌కో ఏడీఈ శ్రీకాంత్ అన్నారు. ఆదివారం రామన్నపేటలోని విద్యుత్‌శాఖ కార్యాలయంలో విద్యుత్ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులు వ్యవసాయ బావుల వద్ద విద్యుత్ వినియోగ సామర్థ్యం పెంపు కోసం ఐఎస్ఐ ప్రమాణాలు కల్గిన పంపు సెట్‌లను, కెపాసీటర్‌లను వాడాలని సూచించారు. వినియోగదారులు విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈ కోటేశ్వరావు, ఏఓ డి.మోతీరాం, ఏఈలు నికీత, మత్స్యగిరి, సిబ్బంది గంగుల సోమేశ్వర్‌రెడ్డి, మామిండ్ల నటరాజ్ పాల్గొన్నారు.

సిమెంట్ పరిశ్రమ రద్దు అయ్యేంతవరకూ పోరాటం



సమావేశంలో మాట్లాడుతున్న జల్లెల పెంటయ్య

రామన్నపేట: అంబుజా సిమెంటు పరిశ్రమ రద్దు అయ్యేంతవరకూ పోరాటం చేస్తామని పర్యావరణ పరిరక్షణ వేదిక కన్వీనర్ జల్లెల పెంటయ్య, కో కన్వీనర్ ఎండీ రేహాన్‌లు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో పర్యావరణ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు కోసం ఇటీవల జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలంతా పాల్గొని తమ వ్యతిరేకతను తెలిపారన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ జరిగి పది రోజులు గడుస్తున్న తుది ఫలితం ఇవ్వడం లేదన్నారు. సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి ఉట్కూరు నర్సింహ, సీపీఎం, కాంగ్రెస్, టీడీపీ, డీఎస్పీ నాయకులు కందుల హనుమంతు, ఎండీ.నాజర్, ఎండీ.ఫజల్‌బేగ్, గూని రాజు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులు

ఆత్మకూరు(ఎం): ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 16,17 తేదీల్లో భువనగిరి జూనియర్ కాలేజీలో నిర్వహించనున్న గ్రామీణ భారత క్రీడా స్ఫూర్తి వేడుకల వాల్‌పోస్టర్‌ను ఆదివారం ఈషా ఫౌండేషన్ ప్రతినిధులు శశాంక్, కృష్ణవేణి ఆవిష్కరించారు. కార్యక్రమంలో కానుగంటి శ్రీశైలం, సోలిపురం అరుణ, శ్యామల, శ్రీలత, సరిత పాల్గొన్నారు.

కులగణనతో అన్నివర్గాల ప్రజలకు మేలు

మోత్కూరు : కులగణనతో అన్నివర్గాలకు మేలు జరుగుతుందని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఎప్పుడో బ్రిటిష్ కాలంలో జరిగిన కుల గణన ఆధారంగానే ప్రస్తుత ప్రభుత్వాలు రిజర్వేషన్లు, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన సమగ్ర కుల గణన సర్వే, సంచార జాతులతో సహా సమగ్ర గణాంకాలు చేయాలని..అప్పుడే అన్ని వర్గాలకు సామాజికంగా, ఆర్థికంగా రాజకీయంగా న్యాయం జరిగేందుకు సర్వే ఎంతగానో దోహదపడుతుందన్నారు.

ఆధునిక హంగులతో పీఏసీఎస్ భవనం



రామన్నపేట వ్యవసాయ సహకార సంఘ భవనం



స్టాఫ్ కౌంటర్లు



మీటింగ్‌హాలు

రామన్నపేట మండలకేంద్రంలో రూ. 1.50కోట్ల వ్యయంతో నిర్మించిన రామన్నపేట వ్యవసాయసహకార సంఘం(పీఏసీఎస్) భవన నిర్మాణం పూర్తయింది. ఆధునిక హంగులతో 4200 చదరపు అడుగుల విస్తీర్ణంలో రెండు అంతస్తులలో భవనం త్వరలోనే అందుబాటులోకి రానుంది. గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఎరువులు, విత్తనాలు నిల్వ చేయడానికి గోదాములు.. పైఅంతస్తులో చైర్మన్, సీఈఓ చాంబర్లు, సేఫ్‌లాకర్‌రూం, మీటింగ్‌హాలు, స్టాఫ్‌కౌంటర్లు, వెయిటింగ్‌హాల్‌ను నిర్మించారు. ఈ నెలలోనే రాష్ట్ర మంత్రుల చేతుల మీదుగా ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. – రామన్నపేట

రేషన్ కార్డులు ఇవ్వాలి

మోత్కూరు : అర్హులందరకీ రేషన్ కార్డులు ఇవ్వాలని బీజేపీ మండల ఉపాధ్యక్షుడు గూడె మధుసూదన్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి కావస్తున్న ఇప్పటి వరకు ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా జారీ చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చక పోవడంతో ప్రజల్లో తీవ్ర అసహనం ఏర్పడుతుందన్నారు.

కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా కిషన్



చౌటుప్పల్ రూరల్: మండలంలోని చిన్నకొండూర్ గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామశాఖ అధ్యక్షుడిగా బక్క కిషన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు బక్క శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ బండి సంజయ్‌కు సన్మానం



ఎంపీ బండి సంజయ్‌ను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

రామన్నపేట/వలిగొండ : రామన్నపేట మండలానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు ఆదివారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను కరీంనగర్‌లోని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ భువనగిరి పార్లమెంటు కన్వీనర్ బందారపు లింగస్వామికి పార్టీ ఎమ్మెల్సీ టికెట్‌ను కేటాయించాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో ఆ పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ కన్వీనర్ బందారపు లింగస్వామి, కో కన్వీనర్ కొంత శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు దంతూరి సత్తయ్య పాల్గొన్నారు.

ఎస్.ఎన్.చారికి ఉత్తమ జర్నలిస్టు అవార్డు

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు ఎస్ఎన్.చారికి ఉత్తమ జర్నలిస్టు అవార్డు లభించింది. అరిగపూడి పూర్ణ చంద్రరావు ఫౌండేషన్ హైదరాబాద్, లయన్ ఎ.ఫౌండేషన్ ఆధ్వర్యంలో లయన్ ఎ.కృష్ణకుమారి స్మారకంగా అందజేసే ఉత్తమ జర్నలిస్టు జాతీయ పురస్కారాన్ని ఆదివారం ఆయన అందుకున్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు అరిగపూడి విజయ్‌కుమార్, అరిగపూడి పూర్ణచంద్రరావు, పద్మశ్రీలత, ఉషారాణి, శ్రీపేరి, రాధాకుసుమ, రవీంద్రబాబు, కిరణ్మయి, యరమల శంకరి, స్వాతి, వల్లూరి రాఘవ, యం.చిత్రలేఖ, సిద్దిరెడ్డి రామానుజం, పెండ్యాల లక్ష్మి సుశీల, శారద పాల్గొన్నారు.

అమ్మయాది పెండెం ఫౌండేషన్ సేవలు అభినందనీయం



బ్రాహ్మణపల్లిలో కవులను సన్మానిస్తున్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

గుండాల : అమ్మయాది పెండెం ఫౌండేషన్ సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో అమ్మయాది పెండెం ఫౌండేషన్ సాహిత్య, సామాజిక విద్య కళా సేవ సంస్థ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కవులను, కళాకారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉత్తమ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ, ఫౌండేషన్ నిర్వాహకులు పెండెం సత్యనారాయణలక్ష్మి, తీపిరెడ్డి మేఘారెడ్డి, అశోక్, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం గౌడ్, పెండెం పరంధాములు, పెండెం సుధర్మ, మత్స్యేందర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన జనగాం ఉపేందర్‌రెడ్డి



సీఎం రేవంత్‌రెడ్డిని సన్మానిస్తున్న ఉపేందర్‌రెడ్డి

ఆలేరురూరల్ : టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో కప్పి సన్మానించారు.

అమరవీరులకు నివాళి



అమరవీరుల స్థూపానికి నివాళులర్పిస్తున్న నాయకులు

మోటకొండూర్: మండలంలోని ఇక్కుర్తి గ్రామంలో సీపీఎం ఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను ఆదివారం నిర్వహించారు. అమరవీరులను స్మరించుకుంటూ మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో కమిటీ కార్యదర్శులు సాదుల శ్రీకాంత్, శికిలం కుమారస్వామి, పార్టీ జిల్లా కార్యదర్శి ఆర్ జనార్దన్, జిల్లా నాయకులు కల్లెపు అడిమయ్య, ఇక్కిరి సహదేవ్, చిరబోయిన రాజయ్య, కొమురయ్య, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

రామనర్సయ్య ఆశయాలను కొనసాగిస్తాం

తిరుమలగిరి : సీపీఐ(ఎంఎల్) నాయకుడు పొట్ల రామనర్సయ్య ఆశయాలను కొనసాగిస్తామని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య అన్నారు. ఆదివారం పట్టణంలో సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అమర వీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా రామనర్సయ్య స్థూపం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జి.వెంకటేశ్వరరావు, సదానందం, శివశంకర్, మల్లయ్య, ఎల్లంల యాదగిరి, రమేష్, రేణుక, వెంకన్న, నాగయ్య, కొమ్ము సోమయ్య, కందుకూరి కొండయ్య, చంద్రకళ, రేణుక, సంతోషి పాల్గొన్నారు.

నేడు సీపీఎం మున్సిపల్ కమిటీ సమావేశం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో సీపీఎం మున్సిపల్ కమిటీ ద్వితీయ మహాసభను సోమవారం నిర్వహించనున్నట్లు పట్టణ కార్యదర్శి బండారు నర్సింహ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.